మనం
నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం | 13 అక్టోబర్ | 2023 | పేజీలు: 6



## బోర్డర్‌లో తనిఖీలు



**దామరచర్ల సెప్టెంబర్ 12 (మనం న్యూస్ )** ఈ రోజు అనగా తేదీ 12.10.2023 ఉదయం 11.30 గంటల సమయంలో వాడపల్లి గ్రామ శివారులోని ఆంధ్రప్రదేశ్-తెలంగాణ బార్డర్ లో గల RTA చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ చేయుచుండగా అదే సమయంలో %ఆా-16-దీఱ%-8118 నెంబర్ గల కారులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వినుకొండ పట్టణానికి చెందిన పోకూరి శ్రీనివాస రావు %వా/శీ% హనుమంత రావు, వయస్సు: 42 సం!!, కులం: కమ్మ, అనునతడు హైదరాబాద్ వైపునకు వెళ్తుండగా, అతని కారు ఆపి తనిఖీ చేసినాము. అతని వద్ద 90,000/- రూపాయల నగదును గుర్తించినాము. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ఉన్నందున అతని వద్ద గల నగదు స్వాధీన పరచుకుని వాటిని మిర్యాలగూడ రిటర్నింగ్ ఆఫీసర్ గారికి అప్పజెప్పడం జరిగినది.

# రెబల్ బెడద...తప్పదా....!





- ఒకరికి వస్తే....మరోకరు స్వతంత్ర్య అభ్యర్థిగా రంగంలోకి...?
- కాంగ్రెస్ పార్టీలో సీట్ల లొల్లి
- ఎవరికి వారే టికెట్ తమదేనంటున్న వైనం
- ఈసారి ఎలాగైన బరిలోకి..... సై అంటున్న ఇద్దరు నేతలు
- హస్తం శ్రేణులలో అయోమయం... గందరగోళం
- గ్రూపు రాజకీయాలతో తగిన మూల్యం చెల్లించక తప్పదా....?

సూర్యాపేట అక్టోబర్ 12 మనం ప్రతినిధిః సూర్యాపేట అసెంబ్లీ సెగ్మెంట్‌లో కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో రెబల్ బెడద తప్పదాఅనే చర్చ ఈ నియోజకవర్గంలో జోరందుకుంది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తమకే సీటును కేటాయించిందని..... ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తు అనుచరులతో హంగామా చేస్తున్నారు. కానీ పార్టీ అధిష్టానం మాత్రం ఇంకా సీట్ల కేటాయింపులో ఒ కొలిక్కి రాలేదని చెబుతున్నాయి..... సూర్యాపేట సెగ్మెంట్‌లో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి తమ తమ అనచరుల వర్గంతో నువ్వానేనా అన్న చందంగా పోటీలకు దిగుతున్నారు... ఇప్పటికే ఇరువురి నేతల అంతరంగం మాత్రం ఏలాగైనా ఈ సార్వత్రిక ఎన్నికల్లో బరిలోకి నిలిచేదేనని ధీమా వ్యక్త పరుస్తున్నారు..... సుదీర్ఘ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతు వస్తు రెండు పర్యాయాలు ఉమ్మడి రాష్ట్ర మంత్రిగా పని చేసిన రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఇదే నా చివరి ఎన్నిక అంటు ఇప్పటికే ప్రజలకు, అటు పార్టీ అధినాయకత్వానికి సంకేతాలను జారీ చేశారు... ఎలాగైనా హస్తం పార్టీ నుండి టికెట్ సాధించి విజయఢంకాను మోగించాలని కృతనిశ్చయంతో ముందుకుసాగుతున్నారు..... తరుచు తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాలలో క్యాడర్ బేస్‌ఉన్న లీడర్‌నని, చెప్పుకుంటున్న దామోదర్‌రెడ్డి ఎన్నో సందర్భాలలో పార్టీ అధిష్టానానికి విధేయుడిగా కొనసాగుతున్నారు... సర్వేలు కూడా తనకే అనుకూలంగా ఉన్నాయాంటు అధిష్టాన దృష్టికి తీసుకెళ్లినట్లు వినికిడి.... ఇదే సెగ్మెంట్‌లో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్న పటేల్ రమేష్‌రెడ్డి సైతం సెగ్మెంట్ ప్రజలు తనవైపే ఉన్నారని నిర్వహించిన సర్వేలలో తానున్నాంటు, అంతేకాకుండా స్థానిక వాదాన్ని బలంగా తెరమీదకు తేవడం అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా పాదయాత్ర, గడపగడపకు కాంగ్రెస్ అనే నినాదంలో ముందుకేళుతున్న విషయాన్ని రాష్ట్ర అధినాయకత్వానికి తెలియజేసి ఈ సారి ఎలాగైనా పార్టీ బిఫాం దక్కించుకోవాలని విశ్వప్రయాత్నాలు చేస్తు వస్తున్నారు..... పార్టీ అధిష్టానం మాత్రం ఇప్పటి వరకు ఎవరి పేర్లను ఖరారు చేయకుండా అభ్యర్థి ఎవరనే అనే విషయంలో తీవ్ర కసరత్తు చేస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి...... ఒకవేళ పార్టీ అధిష్టానం నుండి టికెట్‌రాకపోతే ఈ ఇరువురునేతలు స్వతంత్ర్య అభ్యర్థి గానైనా బరిలోకి దిగేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం..... ఇప్పటికే ఇరువురు నేతలకు సంబంధించిన క్యాడర్‌కు సంకేతాలు ఇచ్చాయనే ప్రచారం ఆ పార్టీకి చెందిన ఇరువురు నేతలకు సంబంధించిన అభ్యర్థులే గుసగుసలాడుకుంటున్నారు...... ఎట్టి పరిస్థితుల్లో బరిలోకి నిలిచేందుకు ఊవ్విళ్లు ఊరుతున్న ఈ నేతల విబేదాల **మిగతా 2లో...**

## నిబంధనలను అనుసరించి ఎన్నికల ప్రచార సామాగ్రిని ముద్రించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు



**భువనగిరి, అక్టోబర్ 12 (మనం న్యూస్):** నిబంధనల ననుసరించి ఎన్నికల ప్రచార సామాగ్రిని ముద్రించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు ప్రింటింగ్ ప్రెస్ యజమానులకు సూచించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆయన గురువారం నాడు కాన్ఫరెన్స్ హాలులో ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో సమావేశమై మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లు, ఇతర మెటీరియల్ ముద్రించేటప్పుడు, ప్రచురించేటప్పుడు తప్పనిసరిగా ప్రింటర్, ప్రచురణ కర్త పేర్లు, చిరునామా, సెల్ ఫోన్ నెంబర్లు స్పష్టంగా పైన ముద్రించాలని, ముద్రించబడిన ప్రతులకు సంబంధించి 3 కాపీలను ప్రచురణ కర్త నుండి పొందిన డిక్లరేషన్ తో సహా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 127(ఏ) ప్రకారం పంపాలని తెలిపారు. జిల్లా లోని ప్రింటింగ్ ప్రెస్సులు ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లు, మొదలైన వాటి ముద్రణ చేపట్టే ముందు నిర్దేశించిన ప్రోఫార్మా లో సెక్షన్ 127 ఏ (2) ప్రకారం ప్రచురణకర్త నుంచి డిక్లరేషన్ పొందాలని, డిక్లరేషన్ పై ప్రచురణకర్త సంతకంతో ధ్రువీకరించబడాలని, దీనిని జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయానికి పంపే సమయంలో ప్రింటింగ్ ప్రెస్ యజమాని ధ్రువీకరించాలని తెలిపారు. ప్రింటర్ మెటీరియల్ డిక్లరేషనుతో పాటు సూచించిన ప్రొఫార్మాలో ముద్రించిన డాక్యుమెంట్ కాపీల సంఖ్య, సదరు ప్రింటింగ్ పనికి వసూలు చేసిన ధరకు సంబంధించిన సమాచారాన్ని కూడా ప్రింటర్లు అందించాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం ప్రింటింగ్ ప్రెస్ యజమానిపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. సమావేశంలో జిల్లా ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వర చారి, డిప్యూటీ తహసిల్దార్ సురేష్, శ్రీకాంత్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దమొత్తంలో గంజాయి స్వాధీనంః ఇంచార్జ్ ఎస్పీ



**సూర్యాపేట అక్టోబర్ 12 మనం ప్రతినిధిః** సూమారు 125 కిలోల బరువులో ఉండి, రూ. 31,25,000 లక్షల విలువ చేసే గంజాయిని బుధవారం సాయంత్రం కోదాడ డీఎస్పీ ప్రకాశ్ ఆదేశానుసారం చేపట్టిన వాహనాల తనిఖీలలో పోలీసులను చూసి పారిపోతున్న నిందితులను పట్టుకున్నట్లు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ నాగేశ్వర్రావు తెలిపారు.గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. మహారాష్ట్రకు చెందిన ఇద్దరు చిన్ననాటి స్నేహితులైన మహ్మమ్మద్ ఇమ్రాన్, ఆసిఫ్ ఖాన్‌లలో ఇమ్రాన్ చేపల వ్యాపారం, ఆసీఫ్‌ఖాన్ డ్రైవర్‌గా పని చేస్తు జీవిస్తుండేవారు. ఈ క్రమంలోనే ఇద్దరికి సులువుగా ఇంకా ఎక్కువ మొత్తంలో డబ్బును సంపాధించాలనే ఆశతో ఆసీఫ్‌ఖాన్ తాను డ్రైవర్‌గా పని చేస్తున్న సమయంలో కొందరు సులువుగా గంజాయిని విక్రయించి ఎక్కువ మొత్తంలో డబ్బును**మిగతా 2లో...**

## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

### - ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**వలిగొండ, అక్టోబర్ 12 (మనం న్యూస్):** ప్రజల బతుకులు బాగుపడాలంటే రాష్ట్రంలో మళ్లీ టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని, ముఖ్యమంత్రి కేసీఆర్ కావాలని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ సర్వసభ్య సమావేశాన్ని అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో **మిగతా 2లో...**

## మీడియా సెంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్



**సూర్యాపేట అక్టోబర్ 12 మనం ప్రతినిధిః** సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మీడియా పాయింట్‌ను గురువారం కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా పని చేస్తున్న మీడియా మిత్రులు ఎన్నికల సందర్భంగా ఎప్పటికప్పుడు సమాచారాన్ని ప్రజలకు తెలియజేసే విధంగా ఈ పాయింట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, ముఖ్యంగా సోషియల్ **మిగతా 2లో...**

# రెబల్ బెడద.... తప్పద....!

(మొదటి పేజీ తరువాయి)

మధ్య కాంగ్రెస్ పార్టీ క్యాడర్ అయోమయంలో పడింది..... ఇప్పటికే అధికార బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేక ఓటు బ్యాంకును తమవైపు తిప్పుకునే పనిలోపడేందుకు ఇరువురునేతలు ఎప్పటికప్పుడు గులాబి పార్టీలోని అసమ్మతి నాయకులతో సంప్రదింపులు జరుపుతు న్నారు..... ఇదంతా నిషితంగా పేట నియోజకవర్గం ప్రజలు హస్తం పార్టీ క్యాడర్ గెలుపోటములు ప్రభావితం చేస్తే ఓటు బ్యాంక్ ఉన్న ఆ పార్టీకి గ్రూపుల లొల్లితో దిగజారిపోతుంది..... ఇదంతా ఒకెత్తైతే ఇటీవల బిసి నినాదం పెద్ద ఎత్తున ఈ పార్టీలో వినిపిస్తుండటంతో..... ఎప్పటినుండో హస్తం పార్టీకి ఆయువుపట్టులా అంటి పెట్టుకుని ఉన్న బిసి క్యాడర్‌లో అసంతృప్తి జ్వాలలు ఇటివలకాలంలో బయటకు వస్తున్నాయి.... దీనిని అధిగమించడం కూడా హస్తంపార్టీకి కత్తిమీద సాములాగా మారిందని, ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు చెవులుకొరుక్కుంటున్నారు..... ఎన్నికల షెడ్యూల్ విడుదలై ప్రజల్లోకి వెళుతున్న సమయంలో గ్రూపు రాజకీయాలతో ఈ సెగ్మెంట్‌లో బలమైన క్యాడర్ ఉన్న హస్తం పార్టీ నిలదొక్కుకోవాలంటే అధిష్టాన పెద్దలు కలుగజేసుకుని పేట అసెంబ్లీ సెగ్మెంట్లో అసమ్మతి నేతలను ఒక్క తాటిపైకి తీసుకురావడంలో సక్సెస్ అవుతారో లేకుంటే.... ఇదే పార్టీలో అభ్యర్థులు రెబల్ గా మారి పోటీకి సై అంటారో రాబోయే రోజుల్లో వేచి చూడాలిమరి.....

## పెద్దమొత్తంలో గంజాయి స్వాధీనంః ఇంచార్జ్ ఎస్పీ

(మొదటి పేజీ తరువాయి)

సంపాధించడం చూసానని, ఈవిషయాన్ని తన మిత్రుడైన ఇమ్రాన్‌కు తెలియజేయడంతో ఇద్దరు కలిసి ఈ నెల 5న మారుతి సుజికి నెంబర్ ఎంహెచ్ 02 జెపి 2474 గల కారులో ముంబాయి నుండి బయలు దేరి 7వ తేదిన ఒరిస్సా రాష్ట్రంలోని తప్తపని అనే ప్రాంతానికి చేరుకుని అక్కడ అజ్ఞాత వ్యక్తి వద్ద నుండి ఒక కేజీ గంజాయికి రూ. 1000 చోప్పున మొత్తం 125 కేజీల గంజాయిని 61 ప్యాకెట్లలో ప్యాక్ చేసుకుని కారు వెనుకభాగంలో ఎవరికి కనబడకుండా సీటు కింద పెట్టుకుని ఒరిస్సా నుండి 8వ తేదిన బయలు దేరి ముంబాయికి వస్తున్న తరుణంలో పోలీసులకు కనబడకుండా అక్కడక్కడ కారును ఆపుకుని తప్పించుకుంటు వస్తు బుధవారం సాయంత్రం రామాపురం క్రాస్ రోడ్డుకు రాగానే అక్కడే ఉన్న పోలీసులు తనిఖీలలో భాగంగా ఆపడంతో నిందితులు వారి నుండి తప్పించుకుని పారిపోతుండటంతో, అడ్డగించి పట్టుకుని కారును తనిఖీ చేయగా అందులో గంజాయి దొరికిందని తెలిపారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న పోలీసులను అభినందించారు. నిందితులకు చెందిన కారు, మూడు చరవాణిలను స్వాధినం చేసుకున్నట్లు పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ రామకృష్ణారెడ్డి, రూరల్ ఎస్సై సాయిప్రశాంత్, గరిడే పల్లి ఎస్సై లింగారెడ్డి, తదిరులు పాల్గోన్నారు.

ఇంచార్జ్ ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అధనపు ఎస్పీ

సూర్యాపేట జిల్లా ఎస్పీగా ఇప్పటి వరకు విధులు నిర్వహించిన రాజేంద్ర ప్రసాద్ ఈసి ఉత్తర్వుల నేపథ్యంలో బదిలీ చేయబడ్డారు. ఆయన స్థానంలో అధనపు ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న ఎం నాగేశ్వర్రావు జిల్లా ఇంచార్జ్ ఎస్పీగా బాధ్యతలను అప్పగిస్తు ఉత్తర్వులను జారి చేయడంతో గురువారం ఇంచార్జ్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు.

## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 16న భువనగిరిలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాయని, సీఎం కేసీఆర్ ఎన్నో అద్భుత పథకాలను తీసుకువచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచారని అన్నారు. నాయకుడు నిర్ణయానికి కట్టుబడి ఉండాలని, చచ్చిన బ్రతికిన మాటమీద నిలబడాలని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో వలిగొండ మండలం నుండి అత్యధిక మెజార్టీ అందించాలని, వలిగొండ మండలానికి తాను అండగా ఉంటానని, మాయమాటలు చెప్పేవారిని నమ్మవద్దని, ప్రతి కార్యకర్త సైనికుడిల పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఆయిల్ ఫైడ్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొల్పుల అమరేందర్, వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వంగాల వెంకన్న గౌడ్, మాజీ జెడ్పిటిసి మొగుల్ల శ్రీనివాస్, సురకంటి వెంకటరెడ్డి, పడమటి మమత, కోనపురి కవిత, గూడూరు శివశాంత్ రెడ్డి, చిట్టెడి జనార్ధన్ రెడ్డి, చెరుకు శివయ్య గౌడ్, తుమ్మల వెంకటరెడ్డి, కొమురెల్లి సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీరాముల నాగరాజు, గుర్రం లక్ష్మారెడ్డి, సామ రామ్ రెడ్డి, చిట్టెడి వెంకటరామిరెడ్డి, గూడూరు శేఖర్ రెడ్డి, మామిళ్ల రత్నయ్య, ఐటిపాముల రవీంద్ర, ఎమ్మె లింగస్వామి సత్తిరెడ్డి, మద్దెల మంజుల, పబ్బు స్వామి, కాసుల మధు, మాద శంకర్ గౌడ్, ఐటిపాముల సత్యనారాయణ, పల్సం రాజు, కళ్లెం మారయ్య, బొడ్డుపల్లి కృష్ణ, కాసుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషన్ సూచించిన ధరలకు మాత్రమే ఖర్చు చేయాలి



## - జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కరరావు

**భువనగిరి, అక్టోబర్ 12 (మనం న్యూస్):** ఎన్నికలలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ప్రచార కార్యక్రమాలకు ఉపయోగించే వస్తువులు, వాహనాలకు సంబంధించి ఎన్నికల కమిషన్ సూచించిన ధరలకు మాత్రమే ఖర్చు చేయాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ. భాస్కరరావు రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. గురువారం నాడు ఆయన తన ఛాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై మాట్లాడుతూ ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికలలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ప్రచార కార్యక్రమాలకు ఉపయోగించే లౌడ్ స్పీకర్స్, పోడియం, ఫ్లెక్సీ బ్యానర్లు, క్లాత్ బ్యానర్లు, ఫ్లాగ్స్, పోస్టర్స్, హోర్డింగ్స్, కటౌట్స్, వీడియోగ్రఫీ, పెన్ డ్రైవ్స్, క్యాసెట్లు, స్వాగత తోరణాలు, వాహనాల కిరాయిలు, డ్రైవరు బత్తాలు, హోటల్ రూమ్స్ కిరాయిలు, ఫర్నీచర్, రవాణా ఛార్జీలు, చైర్స్, సోఫాలు, టెంట్స్, కార్పెట్స్, సైడ్ వాల్స్, వాటర్ డ్రమ్స్, టీ టిఫిన్, భోజనాలు, సామాగ్రి, విద్యుత్ బల్బులు, ఫ్యాన్స్, కూలర్స్, క్యాప్స్, స్కార్ఫ్స్, టవల్స్, ఫోటో ప్రింటెడ్ టీషర్ట్స్, ఫంక్షన్ హాల్ కిరాయిలు, వాల్ రైటింగ్స్, కోలాటాలు, డప్పు, డ్రోన్ కెమెరా, ఎల్.ఇ.డి. స్క్రీన్స్, హైడ్రోజన్ బెలూన్స్, వాటర్ బాటిల్స్, స్టేజ్ డెకొరేషన్, స్టిక్కర్స్, టూవీలర్ కిరాయిలు, ఇంధన రేట్లు, తదితర ప్రచార వాహనాలకు సంబంధించి ఎన్నికల కమీషన్ సూచించిన రేట్లకు ఖర్చు లోబడి ఉండాలని తెలిపారు. నామినేషన్ ముందు వరకు రాజకీయ పార్టీలు, నామినేషన్ అనంతరం సంబంధిత అభ్యర్థి ఖర్చు లోనికి వెళుతుందని, రాజకీయ పార్టీలు తమ ప్రచార వివరాలను తెలియచేయాలని తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టినా సంబంధిత అధికారుల అనుమతులు పొందాలని, ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు, రోడ్ షోలు తదితర ప్రచార అనుమతుల కోసం సువిధ యాప్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తు చేయాలని సూచించారు. అలాగే నిబంధనలను ఉల్లంఘించిన సంఘటనలు, ఫిర్యాదులపై సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని, వంద నిమిషాలలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లా కలెక్టరేటులో 24 గంటలు సేవలందించేందుకు 1950 నెంబర్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సిపిఎం నుండి బట్టుపల్లి అనూరాధ, బీఎస్పీ నుండి జహంగీర్, బట్టు రామచంద్రయ్య, కాంగ్రెస్ నుండి సయ్యద్ ముల్తానీషా, కె.యాదగిరి, బిజెపి నుండి పి.బలరాం, వివిధ ఎన్నికల విభాగాల నోడల్ అధికారులు సునంద, సుదర్శన్రెడ్డి, శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, డిప్యూటీ తహశీలుదారు సురేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంఘ నాయకుడు వెంకులు విగ్రహ ఆవిష్కరణ



**పెన్‌పహాడ్ అక్టోబర్ 12 మనం న్యూస్ః** మండల రైతు సంఘం నాయకుడు లిఫ్ట్ మాజీ చైర్మన్ మామిడి చిన్న వెంకులు విగ్రహాన్ని గురువారం మండల పరిధిలోని అనంతరం గ్రామంలో ఆయన వ్యవసాయ క్షేత్రం వద్ద రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మండలి సభ్యులు ఒట్టెద్దు నర్సింహారెడ్డి చేతులమీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిన వెంకులు రైతులకు చేసిన సేవలను కొనియడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమ్మాది బిక్షం, జడ్పీటిసి మామిడి అనిత, నాయకులు అంజయ్య, శ్రీనివస్‌రెడ్డి, సీతరాఖరెడ్డి, జానకీరాంరెడ్డి, నాగేశ్వర్రావు, ఇంద్రసేనారావు, నాగార్జున, వెంకన్న, వెంకటేశ్వర్లు, సురేందర్, సైదిరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలో శౌర్య జాగరణ యాత్ర

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 12 మనం న్యూస్ః** 2024 జనవరి మూడవ వారంలో అయోధ్యలో నిర్వహించబోయే రామ మందిర ప్రారంభోత్సవంలో భాగంగా అందుకు సన్నాహక కార్యక్రమాన్ని విశ్వ హిందూ పరిషత్ ఏర్పడి 60 ఏండ్లకు చేరువవుతున్న నేపథ్యంలో నేడు పట్టణం లోని వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి శంకర్ విలాస్, వాణిజ్య భవన్, పిఎస్సార్ సెంటర్, కోర్టు చౌరస్తా పబ్లిక్ క్లబ్‌లో చేపట్టబోయే ఆద్యాత్మిక ప్రవచనం, ప్రసాద వితరణతో పూర్తికాబడుతుందని ఆ సంఘం పట్టణ ఉపాధ్యక్షుడు, కార్యదర్శులు రవిచంద్ర, దినేష్ బాబులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హిందువులు పాల్గోని జయప్రదం చేయాలని కోరారు.

## మీడియా సెంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

మీడియా, ఎన్నికల కోడ్ దృష్టిలో ఉంచుకుని అసత్యాలను ప్రచారం చేయకుండా ఇతర పార్టీలను కించపరిచే విధంగా వార్త ప్రసారాలను సోషల్ మీడియాలో ప్రచురించకూడదని, దీనిని ప్రింట్, ఎలక్ట్రానిక్‌తో పాటు సోషల్ మీడియా కూడా దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. కొన్నిరోజుల్లో ఎన్నికలకు సంబంధించిన మీడియా గైడ్‌లైన్స్‌ను తెలియజేస్తుంటామన్నారు. పెయిడ్ వార్తలు, సమస్యల పిర్యాధులను పరిశీలించడం జరుగుతుందని, వార్తలలో వచ్చే ప్రకటనలను పరిశీలించనున్నట్లు పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక, సిపిఓ వెంకటేశ్వర్లు, ఏఓ సుదర్శన్‌రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

**సోమవారం ప్రజావాణి రద్దు**

ఈ నెల 16వ జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఎస్ వెంక ట్రావ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తర్వలో జిల్లాలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అన్ని విభాగాల అధికారులు తమకు కేటాయించిన విధులలో నిమగ్నమైనందున ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు పేర్కోన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించగలరని తెలిపారు.

# ఘనంగా బొడ్డెమ్మ ఉత్సవాలు



**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 12 మనం న్యూస్ః** గత 5 సంవత్సరాలుగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బాలాజీ నగర్‌లో పెళ్లికాని యువతులు, పిల్లలు, మహిళలు, వృద్ధులు ఎంతో భక్తి శ్రద్ధలతో బాల బొడ్డెమ్మను నవరాత్రులు పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, గురువారం బొడ్డెమ్మ నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వహించి మహిళలు, యువతులు, పిల్లలు, కోలటాలు, ఆటపాటలతో శోభాయాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ.... తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టె విధంగా తొమ్మిదిరోజుల ఉత్సవాలను నిర్వహించి స్థానిక చెరువులో బొడ్డెమ్మ నిమజ్జనం చేయడం జరిగిందని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు ముశం ధనలక్ష్మి, గజ్జల కళ్యాణి, రాజబోయిన సుజాత, శ్యామల అరుణ, కస్తూరి స్వప్న, సుజాత, తేజ, నిర్మల, రమ, సునీత, కళమ్మ, శోభ తదితరులు పాల్గోన్నారు.

# ముందస్తు బతుకమ్మ వేడుకలు





**నడిగుడెం అక్టోబర్ 12 మనం న్యూస్ః** మండల కేంద్రంలోని సాయి పబ్లిక్ పాఠశాల, న్యూవిజన్ విద్యామందిర్‌లో గురువారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు సంప్రదాయ దుస్తువులతో కోలాట ప్రదర్శనలు చేసి బతుకమ్మను పేర్చి ఆటపాటలతో చిట్టి చేతులమీదుగా బతుకమ్మను స్థానిక నీటి గుంటలో నిమజ్జనానికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృంధం సులోచన, శ్రీనివాసరావు, భవానీ తదితరులుపాల్గోన్నారు.

**సూర్యాపేటలోని వివేకవాణిలో బతుకమ్మ వేడుకలు**

పట్టణంలోని 60 అడుగుల రోడ్డులో గల వివేకవాణి విద్యామందిర్ లో గురువారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల పూలతో పేర్చిన బతుకమ్మలతో ఆటలు, పాటలు సంబురాలను ఘనంగా జరిపారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గుడిమళ్ల సంతోష్‌శర్మ, ప్రిన్సిపాల్ స్వప్న, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గోన్నారు.

నల్లగొండ | www.manamnews.com | epaper.manamnews.com | శుక్రవారం | నల్లగొండ | 13 /10 / 2023 | Follow : @Manam news | మనం 3

## ఎమ్మెల్యే గాదరిని అత్యధిక మేజార్టీతో గెలిపించాలి



**తిరుమలగిరి అక్టోబర్ 12 మనం న్యూస్:** తుంగతుర్తి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మూడోసారి బరిలో నిలిచిన శాసన సభ్యుడు గాదరి కిషోర్ కూమార్‌ను అత్యధిక మేజార్టీతో హ్యాట్రిక్ విజయం అందించాలని, ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఎమ్మెల్యే గాదరి క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... కిషోర్ గెలుపుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని ఈ నెల 29వ తేదిన సిఎం కేసిఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమరుగొమ్ముల స్నేహలత, నాయకులు పాలపు చంద్రశేకర్, ఆశోక్‌రెడ్డి, భాస్కర్, రవీందర్, సరిత, ప్రియలత, గ్రామ శాఖ వార్డు అధ్యక్షుడు బిఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## డిటిఎఫ్ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయండి



**తిరుమలగిరి అక్టోబర్ 12 మనం న్యూస్:** ఈనెల 15 నుండి 17 తేది వరకు మహబుబ్ నగర్ జిల్లాలో జరిగే డిటిఎఫ్ 5వ రాష్ట్ర వైద్య, విజ్ఞాన రజితోత్సవ మహసభలను విజయవంతం చేయాలని గురువారం మండల పరిధిలోని గుండెపురి ఉన్నత పాఠశాలలో ఆ సంఘం నాయకులు మహసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఆనంద భాస్కర్ మాట్లాడుతూ..... విద్యారంగ ఉపాధ్యాయుల సమస్యల పట్ల డిటిఎఫ్ ఉమ్మడి పోరాటాలు చేస్తు ముందుంటుందని, సామాన్య కుటుంబాల పిల్లల నుండి ఉన్నత వర్గాల పిల్లల వరకు ఒకే రకమైన విద్యను అందించాలని కామన్ స్కూల్ విధానాన్ని ప్రభుత్వాలను డిమాండ్ చేశాడు. ఈ సభకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గోనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సోమయ్య, రామారావు, లక్ష్మణ్‌నాయక్, స్వరూప, మహేష్, నరేష్, వెంకటేశ్వర్లు, ఉమారాణి తదితరులు పాల్గోన్నారు.

## బొల్లం మల్లయ్యయాదవ్ గెలవాలని ప్రత్యేక పూజలు



**నడిగూడెం, అక్టోబర్12(మనం న్యూస్):** కోదాడ నియోజకవర్గం శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ రెండవసారి విజయాన్ని ఆకాంక్షిస్తున్న బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యశాఖ ఆధ్వర్యంలో కోదాండ రామస్వామి దేవాలయంలో పూజ కార్యక్రమం నిర్వహించారు. బొల్లం మల్లయ్యయాదవ్ విజయానికి అందరూ కలిసికట్టుగా పనిచేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఆనంతరం గ్రామంలో గడప ప్రచారం నిర్వహించారు. కోదాడ నియోజకవర్గ అభివృద్ధి బొల్లంపల్లి సాధ్యమని మూడోసారి కేసీఆర్ ప్రభుత్వ హాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు బొనగిరి ఉపేందర్, బడేటి చంద్రయ్య, నక్క సైదులు, దున్న సుధాకర్, జలీల్, దున్న రాజు, వెంకటేష్, శివకృష్ణ, వీరబాబు, గునుగుంట్ల రాజు, మురళి, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లకు సిద్ధం కావాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు

**భువనగిరి, అక్టోబర్ 12 (మనం న్యూస్):** ఖరీఫ్ 2023-24 ధాన్యం కొనుగోళ్లకు సిద్ధం కావాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు ఎ.భాస్కరరావు మిల్లర్ల యాజమాన్యాలకు సూచించారు. గురువారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన మిల్లర్లతో సమావేశమై ఖరీఫ్ 2023- 24 ధాన్యం



కొనుగోళ్లకు సిద్ధం కావాలని, ఈ సంవత్సరం కొత్తగా బయోమెట్రిక్ ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోళ్లు చేసి అంతే మొత్తాన్ని మిల్లులకు పంపించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోళ్లకు సంబంధించి మిల్లులలో స్థలం, హమాలీలను పెంచుకోవడంపై మిల్లర్లు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. గత సంవత్సరం సంబంధించి సిఎంఆర్ ఏ మిల్లు ఎంత పెండింగ్ ఉన్నది సమీక్షిస్తూ సిఎంఆర్ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సివిల్ సప్లయ్ జిల్లా మేనేజరు గోపీకృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర మిల్లర్ల సంఘ అధ్యక్షులు గంప నాగేందర్, జిల్లా సెక్రటరీ నాగభూషణం, మిల్లర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం



**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్12(మనం న్యూస్):** రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన మంగదుడ్ల శంకర్, చనాల శ్యామ్‌రెడ్డి, ఈర్ల సౌనయ్య, తన్నీరు మహేష్, జాల సైదులుయాదవ్, దేవులపల్లి ఉమకర్‌రెడ్డి, జిట్టబోయిన రజమల్లుతో పాటు 50మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు వేములకొండ ఉప్పలయ్య, శ్యామ్‌రెడ్డి, బొల్లం బాలరాజు, బింగి బాలరాజు, సిద్ది రాము, బొల్లం వెంకన్న, మద్ది ఉజిత్, విక్రమ్, హరీష్‌రెడ్డి, నరేష్, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మయ్యకు సన్మానం



**తిరుమలగిరి, అక్టోబర్12(మనం న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ నాయకులు కందుకూరి లక్ష్మయ్య జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ సభ్యునిగా నియమతులైన సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో లక్ష్మయ్యకు తిరుమలగిరి మున్సిపాలిటి గ్రంథాలయ ఛైర్మన్‌గా నియమితులైన మెడెపు సురేందర్‌ను మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తిరుమాని యాదగిరి, ఎంపీపీ స్నేహలత, సరిత, ప్రియలత, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది



**నడిగూడెం, అక్టోబర్12(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ పేదలకు ఎప్పుడు అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా కార్యదర్శి కన్నెబోయిన ఉదయశ్రీ రఘువీర్ అన్నారు. గురువారం మండలంలోని రత్నవరం గ్రామంలో ఇటీవల మరణించిన మెలుగూరి లక్ష్మి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని మృతురాలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి కుంటు సభ్యులను ఆదుకుంటామని చెప్పారు. ఈసందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులకు 50కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పగడాల ప్రద్మాప్రభాకర్‌రెడ్డి, పసుపులేటి వినయ్‌వర్ధన్, జొన్నలగడ్డ వీరగోవిందు, వి. యల్.యన్ గౌడ్, మెలుగూరి నర్సింహారావు, కలకొండ గోవిందు, గురవయ్య, చెన్నయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# అవకాశవాద పార్టీలను ఓడించండి




### మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగన్న

**దామరచర్ల సెప్టెంబర్ 12(మనం న్యూస్ ):**ఈరోజు దామచర్ల మండల సిపిఎం పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగన్న గారు హాజరై అవకాశవాద పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు మాట్లాడుతూ 1200 మంది ఆత్మ బలిదానాల వల్ల సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నేటికీ 10 సంవత్సరాలు కావస్తున్నా ఈ రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను మాయమాటలు చెప్పి మూడోసారి అధికారంలో రావాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నానన్నారు కావున ఈ ఎన్నికల సమయంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసిన మోసపూరితమైన మాటలను సిపిఎం పార్టీ కార్యకర్తలు ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఓట్లను కలిసి వాడ వాడల సభలు సమావేశాలు పరిచి రాష్ట్ర ప్రభుత్వం చేసిన మోసాన్ని ప్రజలను తెలిసే విధంగా ప్రతీ కార్యకర్త సమిష్టిగా పనిచేయాలని అన్నారు. అప్పుడు మాత్రమే బిఇలాంటి అవకాశవాద పార్టీలను ఓడించి వామపక్ష ప్రజాతంత్ర లౌకికబి శక్తులను గెలిపించు కోవాలన్నారు. కార్మిక కర్షక సమస్యలను పరిష్కారం కావాలంటే కమ్యూనిస్టులు గెలవాల్సిన అవసరం ఎంతో ఉందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు అన్ని సంక్షేమంలో పడ్డాయని ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందచేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. అందుకోసమే ప్రజలకు పూర్తిస్థాయిలో కార్మిక కర్షక రైతాంగ, మహిళ, విద్యార్థి, ఉపాధి ,ఉద్యోగ, రంగ ప్రజలకు అందరికీ న్యాయంగా సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలు అంటే ఈ రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీలను గెలిపించు కోవాల్సిన అవసరం మనకు ఎంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ గారు మండల కార్యదర్శి వినోద్ నాయక్ సీనియర్ నాయకులు పాపా నాయక్, దయానంద్, ఎర్ర నాయక్, కోటిరెడ్డి, బాల సైదులు, ఖాజా మొహిద్దిన్, సుభాని తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం అందజేత



**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 12 (మనం న్యూస్):** పల్లె పహాడ్ గ్రామంలో బుధవారం సాయంత్రం 6 గంటలకు ఆకుల చిన్న కిష్టయ్య మృతి చెందారు. వారి కుటుంబానికి పల్లె పహాడ్ టిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లె పహాడ్ గ్రామ శాఖ అధ్యక్షులు మరియు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి..!

## అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి కృషి చేస్తా: ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్ఞానేశ్వరి



**చింతపల్లి అక్టోబర్ 11(మనం న్యూస్):** అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్ఞానేశ్వరి తెలిపారు. చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వర నగర్ (మాల్) రెండవ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు, అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలు బుధవారం ఐసిడిఎస్ నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బాదేపల్లి స్వప్న తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## రంగురంగుల పూలతో బతుకమ్మలను తయ్యారుచేస్సిన విద్యార్థులు

**మాడుగుల పల్లి అక్టోబర్ 12 (మనం ప్రతినిధి )** మాడుగులపల్లి



మండలం కుక్కడం గ్రామంలోపి.ఎస్. హెచ్.డబ్ల్యు . పాఠశాలప్రధాన ఉపాధ్యాయురాలు నధీరా ఆధ్వర్యంలో గురువారం ఘనంగా బతుకమ్మ కార్యక్రమం ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల (%ూవీజ%) చైర్మన్ బొంగర్ల చక్రపాణి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి వివిధ పువ్వులతో బతుకమ్మలను పేర్చారు బతుకమ్మ పాటలకు కోలాటాలతో నృత్యం చేశారు ప్రకృతితో మమేకమైన మన తెలంగాణ పండుగ బతుకమ్మ పండుగ మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలను అందించాలి అని అన్నారు. అదేవిధంగా విద్యార్థులు కష్టపడి ఉన్నంత స్థాయికి చేరి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు . పిల్లల ఆనందం సంతోషం కొరకు ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయ బృందానికి ఆనందం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన సర్పంచ్ జనిగల మహేశ్వరి సైదులు



**మునుగోడు అక్టోబర్ 12(మనం న్యూస్)** మునుగోడు మండల కేంద్ర పరిధిలోని చోల్లేడు గ్రామానికీ చెందిన వనం కాశయ్య గురువారం రోజున అనారోగ్యంతో మృతి చెందాడు విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ జనిగల మహేశ్వరి సైదులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు తక్షణ ఆర్థిక సహాయం 5000 రూపాయలను అందజేశాడు. ఈ కార్యక్రమంలో. బుడిగపాక యేసు, చైర్మన్ ముప్పు వెంకట్ రెడ్డి, బొడ్డు రవి, కట్కూరి శంకర్, కొంక శ్రీను, బొడ్డు లక్ష్మయ్య, పగుళ్ల సత్తయ్య, వనం బిక్షం, దొటి గోపాల్, నారగోని ప్రసాద్, బుడిగపాక యాదయ్య, బైరుగొండ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లను చైతన్యం చేసేందుకే 10 కే రన్..!



**మిర్యాలగూడ అక్టోబర్ 12 (మనం న్యూస్)** :ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ తమ గ్రామ యూత్ సభ్యులతో 10 కే రన్ ను మిర్యాలగూడ నుంచి కొండ్రపోల్ వరకు నిర్వహించినట్లు సభ్యులు పులి మురళి గౌడ్ తెలిపారు. గురువారం మిర్యాలగూడ నుంచి కొండ్రపోలు విలేజ్ వరకు 12 మంది సభ్యులతో కలిసి నార్కట్ పల్లిబి అద్దంకి రహదారిపై 8 గ్రామాల మీదుగా 10 %ఎ% రన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ మిత్రబృందంతో కలిసి గత రెండు సంవత్సరాల నుండి నెలకు ఒకసారి 10కే రన్‌ను నిర్వహిస్తున్నామన్నారు. త్వరలో రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని తమ సభ్యులతో కలిసి ఓటు హక్కు పై అవగాహన కల్పించేందుకు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఈ 10 కే రన్‌ను నిర్వహించచమన్నారు. దాంతో పాటు శారీరక దృఢత్వంతో పాటు మానసికమైన వృద్ధిని మనం పొందేందుకు ఈ రన్ ఎంతగానో దోహద పడుతుందన్నారు. 8 గ్రామాల మీదుగా వెళుతూ అక్కడ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్, అర్జున్, బుద్ధు, కొమ్ము రమేష్, వీరబాబు, ప్రవీణ్, రాజు, యాదయ్య, సుజిత్, క్రిష్ణా, స్వామి, సురేష్ పాల్గొన్నారు.

## వాట్సప్ గ్రూప్ ద్వారా స్పందించి ఆర్థిక సహాయం అందచేత



**భువనగిరి, అక్టోబర్ 12 (మనం న్యూస్):** భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామంలో నిరుపేద, కుటుంబానికి చెందిన కొసన స్వామి యాదవ్ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. యాదవ్ కింగ్స్ అనే వాట్సాప్ గ్రూప్ నందు సమాచారం రావడంతో ఉద్య సృష్టికర్త మేకల చంద్రశేఖర్ యాదవ్, ఉద్య ఫౌండర్ మేక లలిత యాదవ్ వెంటనే స్పందించి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం వారి భార్య విజయ, కూతురు ప్రత్యూషకీ గురువారం అందజేసి అండగా నిలిచారు. మృతుడు స్వామి కూతురు ప్రత్యూష భర్త కూడా ఇటీవల మరణించడంతో వారి పిల్లల చదువులకు కష్టంగా మారుతుందని ఉద్య ఫౌండర్ మేకల చంద్రశేఖర్ యాదవ్, లలిత యాదవ్ లకు తెలియ చేయడంతో వారి పిల్లల చదువుల భాద్యతలు ఉద్య యూనిటీ అండ్ డెవలప్మెంట్ ఆఫ్ యాదవ్ గ్రూప్ ఆర్గనైజేషన్ తోడ్పాటు అందిస్తుందని ఉద్య తెలంగాణ రాష్ట్ర యువజన అధ్యక్షులు బొల్లు నరసింహా యాదవ్, కోర్ కమిటీ సభ్యులు గుండెబోయిన సురేష్ యాదవ్ తెలిపారు. గ్రూప్ సభ్యులు సమాచారాన్ని యాదవ్ కింగ్స్ వాట్సాప్ గ్రూప్ నందు సమాచారం పంపడంతో ఉద్య ఫౌండర్ రూ. 10,000 తక్షణ సాయంగా అందజేశారని. మన యాదవ్ కింగ్స్ వాట్సాప్ గ్రూప్ సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్య సభ్యులు సింగన బోయిన సత్యనారాయణ, కొసన మల్లేష్, యాదాద్రి భువనగిరి జిల్లా శ్రీ కృష్ణ కమిటీ అధ్యక్షులు పుట్ట వీరేశం, బాతుక అశోక్, శ్రీరామ్, శరత్ తదితరులు పాల్గొన్నారు.



**మాడుగుల పెళ్లి అక్టోబర్ 12 (మనం ప్రతినిధి)**ఎన్నికల నిర్వహణలో భాగంగా గురువారం మాడుగుల పల్లి మండలం ఇందుగుల గ్రామంలో పోలింగ్ స్టేషన్ ని పరిశీలించిన డిఎస్పి శ్రీధర్ రెడ్డి సీఐ ఎస్ఐ కైగూరి నరేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ



**వేములపల్లి అక్టోబర్ 12( మనం న్యూస్):** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మని అంగన్వాడీ టీచర్ రోజానమ్మా అన్నారు. గురువారం మండలంలోని బుగ్గబాయిగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రంఆవరణలో బతుకమ్మలతో ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. వివిధ రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మలను ఒక చోటికి చేర్చి పాఠశాల చిన్నారులతో కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ అలరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శారద, ఉపాధ్యాయురాలురజిత, రెండో ఏఎన్ఎం పి శైలజ, ఆశ లక్ష్మి, మహిళలుసంధ్య, సరిత,స్వరూప,సౌజన్య, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో బీజేపీ భారీ మెజారిటీతో గెలవడం ఖాయం

### -మర్రిగూడ మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య



**మర్రిగూడ, అక్టోబర్ 12(మనం న్యూస్):** రానున్న ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యేగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భారీ మెజారిటీ తో గెలవడం ఖయమని బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షులు, మర్రిగూడ మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య ధిమా వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డి రాజీనామా తోనే మర్రిగూడలో 30 పడకల హాస్పిటల్ ప్రారంభమైందన్నారు . గట్టుప్పల మండల ఏర్పాటుతో పాటు చండూరు రెవెన్యూ డివిజన్ గా మారిందన్నారు. ప్రజల కోసం పదవిని సైతం లెక్కచేయకుండా త్యాగం చేసిన గొప్ప నాయకుడు రాజగోపాల్ రెడ్డి అని కొనియాడారు. పదవులతో పని లేకుండా పేద ప్రజలకు ఏ ఆపద వచ్చిన ఆదుకునే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మునుగోడు ప్రజలు భారీ మెజారిటితో ఎమ్మెల్యే గా గెలిపిస్తరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ,బిఆర్ఎస్ పార్టీ లు ఒక్కటైన మునుగోడులో కమలం జెండా ఎగరడం ఖాయమన్నారు. పార్టీలకతీతంగా కోమటిరెడ్డి కి అభిమానులు అండగా ఉంటారని పేర్కొన్నారు. ఆయన వెంట బిజెపి నాయకులు ఎలిమినేటి సత్తిరెడ్డి, శిలువేరు వెంకటేష్, జమ్ముల వెంకటేష్ గౌడ్, బోయపల్లి శ్రీరాములు, గ్యార గోపాల్, గ్యార యాదగిరి, మామిడి పరశురాం తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

- కాంగ్రెస్ పార్టీలో చేరికలను చూసి బీఆర్ఎస్ పార్టీ నాయకులకు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి
- టిపిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య
- యాదగిరిగుట్ట ,ఆలేరులో చేరికల జోష్





**యాదగిరిగుట్ట, అక్టోబర్ 12 (మనం న్యూస్)** కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరుతుండడంతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో బిఆరెస్ పార్టీ కి షాక్ మీద షాక్ తగులుతుంది.నియోజకవర్గ స్థాయిలో అన్ని మండలాల అన్ని గ్రామాల నుండి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలు జరిగాయి.యాదగిరిగుట్ట పట్టణంలో సీనియర్ బిఆరెస్ పార్టీ నాయకుడు పీఏసీయస్ వైస్ చైర్మన్ కాటబత్తిని ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఆత్మకూరు మండలం పోతిరెడ్డిపల్లి, బొమ్మలరామారం మండలం లక్ష్మీతాండ, చౌదరిపల్లి, మోటకొండూరు మండలంలోని, కొండాపూర్ గ్రామాల నుండి,గుండాల మండలం బండకొత్తపల్లి గ్రామం,రాజపేట మండలం నమిలే, పాముకుంటా గ్రామాల నుండి సుమారు 2000మంది కాంగ్రెస్ లోకి చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పై నాయకుల్లో కార్యకర్తల్లో ప్రజల్లో విశ్వాసం పెరిగిందని ఆలేరులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. పార్టీలో చేరిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో బీర్ల ఐలయ్య ను ఎమ్మెల్యే గెలిపించుకుంటామని తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి 30 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరము కలిసికట్టుగా పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కానుగు బాలరాజు గౌడ్ ,గుండ్లపల్లి భరత్ గౌడ్, కౌన్సిలర్ ముకర్ల మల్లేశం యాదవ్ ,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బంధారపు భిక్షపతి గౌడ్ , గణేష్, గుండు నరసింహ ,గుడ్ల నరేష్, చంద్రశేఖర్ గుండ్లపల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు .

## జీతాలు రాక ప్రభుత్వ ఉద్యోగుల ఆత్మహత్యలు



**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్12(మనం న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవలే వీఆర్ఏ నుండి ప్రభుత్వ ఉద్యోగులుగా మారిన వారికి రెండు నెలలుగా జీతాలు రాకపోవడంతో, ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వీఆర్ఏ హక్కుల సాధన సమితి రాష్ట్ర కోకన్వీనర్ దాసరి వీరన్న ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికైన అధికారులు స్పందించి వీఆర్ఏ నుండి ప్రభుత్వ ఉద్యోగులుగా మారిన వారికి వేతనాలు చెల్లించాలని అధికారులను కోరినారు. ఆర్థిక ఇబ్బందులతో హనుమకొండ జిల్లా దామెర మండలం, వెంకటాపూర్ గ్రామానికి చెందిన జూనియర్ అసిస్టెంట్ సతీష్ ఉరివేసుకొని అత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమన్నారు. అలాగే 61 సంవత్సరాలు దాటిన వీఆర్ఏ వారసుల ఉద్యోగాలు ఎదురుచేస్తున్నారన్నారు. అలాగే పోస్టింగ్ అలర్ట్ కాని వారు ఉన్నారని అందరికి న్యాయం చేయాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో సోషల్ మీడియా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు బుంగ చరణ్‌రాజ్, మాదాసు నర్సింహ, ఈదుల బాలస్వామి, కొండ్ర నర్సింహ, చిత్తలూరి స్వామి, మమత, మౌనిక, వెంకన్న, రాములు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న కేసీఆర్

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం



**చండూరు అక్టోబర్ 12( మనం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటూ రైతులను మోసం చేస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండశ్రీశైలం అన్నారు. గురువారం చండూరు మండల కేంద్రంలోసిపిఎం మండల కమిటీ సమావేశం సిపిఎం మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్ అధ్యక్షతనసమావేశం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ భూములు కలిగిన పేద రైతులకు, రుణమాఫీ అయిన రైతులకు తిరిగి పంట రుణాలు ఇవ్వాలని వారుఅన్నారు. అసైన్డ్, ఇనాం భూములకు కలిగిన పేద రైతులకు తిరిగి పంట రుణం ఇవ్వకుండా, బ్యాంకర్లు నిరాకరిస్తున్నారని అన్నారు. ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలనివారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖరీఫ్ ధాన్యం మార్కెట్ కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు లేక రైతులు తీవ్ర ఇబ్బందులువారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం వలన మధ్య దళారులు, మిల్లర్లు, కమిషన్ దారుల చేతిలో రైతులకు మద్దతు ధర లభించక దోపిడీకి గురవుతున్నారనివారు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే అంటూ గొప్పలు చెప్పుకోవడం తప్ప రైతు సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడంలేదని వారు అన్నారు. రైతు సమస్యలపై ప్రభుత్వం స్పందించి రైతాంగన్ని ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశం, సిపిఎం సీనియర్ నాయకులు చిట్టి మల్ల లింగయ్య, సిపిఎం నాయకులు కొత్తపల్లి నరసింహ, గౌస్య బేగం, బల్లెం

## టైం పాఠశాలలో ఘనంగా బతుకమ్మ మరియు దసరా సంబురాలు...



స్థానిక టైం పాఠశాలలో బతుకమ్మ మరియు దసరా సంబురాలు ఘనంగా నిర్వహించటం జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాఠశాల డైరెక్టర్ మంద నరేందర్ రెడ్డి గారు కోటి రెడ్డి గారు పాల్గొన్నారు ..కార్యక్రమం ను ఉద్దేశించి మంద నరేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ బతుకమ్మ అంటే ప్రకృతి పండగ అని ప్రకృతిలో లభించే రంగు రంగు పూవుల పువ్వులని సేకరించి గౌరి దేవిని పూజిస్తూ తెలంగాణ లో మహిళలు గొప్పగా చేసుకునే పండగ అని పేరుగోన్నారు.ఈ కార్యక్రమం లో విద్యార్థుల తల్లి తండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాలుగోనటం జరిగింది..

## పర్సాయపల్లి సర్పంచ్‌ను పరామర్శించిన పీఏసీఎస్ ఛైర్మన్



**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్12(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండలం పర్సాయపల్లి గ్రామ సర్పంచ్ పుప్పాల శేఖర్ గత కొద్దిరోజులుగా ఆనారోగ్యంతో బాధపడుతుండంతో సూర్యాపేటలోని వారి నివాసంలో పీఏసీఎస్ ఛైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి వెళ్లి పరామర్శించారు. ఆయన యోగాక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో కొమ్మాల గ్రామ సర్పంచ్ గంగదారి వెంకటమ్మవెంకటయ్య, జి. శ్రీనివాస్, బచ్చుటి ప్రవీణ్, కుదురుపాక ఉదయ్ తదితరులు ఉన్నారు.

## ఎస్‌విఏ ఆర్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**నాగార్జునసాగర్ అక్టోబర్ 12 మనం న్యూస్** నాగార్జునసాగర్ శ్రీ వేమురి అభిరామేశ్వరరావు ఆదర్శ ఉన్నత పాఠశాల పైలాన్ కాలనీ నందు పాఠశాల ఆవరణలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సంబరాలను ఉద్దేశించి పాఠశాల హెచ్‌ఎం శేషు మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన బతుకమ్మ విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను చల్లగా చూడాలని వారు కూడా బతుకమ్మ ఆటపాటలలో ఆడుతూ పాడుతూ సంబరాలు నిర్వహించాలని ఆశించారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఔషధాల పంపిణీ



**చింతపల్లి అక్టోబర్ 12 (మనం న్యూస్):**చింతపల్లి మండలంలోని చౌల్ల తండాకు చెందిన యువకుడు ఇస్లావత్ శ్రీహరి నాయక్ గత కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న బిజెపి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ అధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లికేతవత్ లాలు నాయక్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా వారు స్పందించి ఉచితంగా మందులులి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లు బొడ్డు మహేష్ గౌడ్,కట్ట సైదులు,%శీఎష% జిల్లా కోషదికరి సందపట్ల రాజేష్ సాగర్, బాల్ జంగయ్య ,మండల ఉపాధ్యక్షులు కుందేళ్ళ చెన్నకేశవ %శీఎష% మండల ఉపద్యక్షులు యాచారం గణేష్ గౌడ్,సీనియర్ నాయకులు ముడిగి వెంకటయ్య,బూతు అద్యక్షులు మహేష్ గ్రామస్థులు పాల్గొన్నారు

## ఐకమత్యంగా ఉండేందుకు కృషి:మాల్ వెల్ఫేర్ ఎలక్ట్రిషన్ అసోసియేషన్ అధ్యక్షుడు యాట వెంకటయ్య



**యాచారం:** సమాజంలోని మెకానిక్, ఎలక్ట్రీషియన్ సంఘ సభ్యుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని సంఘం అధ్యక్షుడు లియాట వెంకటయ్య తెలిపారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మాల్ వెల్ఫేర్, టెక్నీషియన్స్, ఎలక్ట్రీషియన్, అసోసియేషన్ యూనియన్ సభ్యులులి పోలేపల్లి రాంనగర్ ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్లో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులందరూ ఐక్యంగా ఉంటూ, అర్హులైన వారు లేబర్ కార్డులు తీసుకోవాలని సూచించారు. లేబర్ కార్డు ఉండడం వల్ల బీమా సౌకర్యం, ఆర్థికపరమైన సమస్యలు పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు నజీర్, జీడిమెట్ల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ ఉప్పు పంచప్ప, ప్రధాన కార్యదర్శి ఎస్. కే. దావుద్, జాయింట్ కార్యదర్శి పరిపూర్ణాచారి, కోశాధికారి షకీల్, ఆర్గనైజర్ ప్రవీణ్, యాదయ్య, ఇంచార్జ్ రామాచారి, బాలాపురం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నిరంజన్, నగేష్, కోశాధికారి, మహమ్మద్ మజర్ అలీ బేగ్ (బాషా), తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతుంది కొలనుపాక గ్రామం కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా మారాలి-టిపిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 12 (మనం న్యూస్)** రోజు రోజుకి కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతుందని ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం కొలనుపాక గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నుండి 150 మంది నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో కంటే ఈ మధ్యకాలంలో కాంగ్రెస్ కు ఆదరణ పెరిగిందని తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ నాయకత్వంలో ప్రజల్లో విశ్వాసం పెరిగిందని చూడు యాత్రతో భారతదేశం మొత్తం కాలినడకన నడిచిన రాహుల్ గాంధీ పైన దేశంలోనూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ పై ఆదరణ పెరిగిందని ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని బీర్ల ఐలయ్య.ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో గ్రామ కమిటీ ముఖ్య నేతల,కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో కోలనుపాక గ్రామం నుండి సుమారు 150 మంది టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంకం మోహన్ మృతి బాధాకరం ఆలంపల్లి ..నరసింహ ..



**చింతపల్లి అక్టోబర్ 12( మనం న్యూస్.):** బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, గోడకొండ్ల మాజీ ఉపసర్పంచ్ అంకం. మోహన్ మృతి బాధాకరమని దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి. నరసింహ అన్నారు. గురువారం వేంకటేశ్వరనగర్ (మాల్) లోని వారి గృహంలో మోహన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బిఆర్ఎస్ నాయకులు కుమారులు అంకం .ప్రవీణ్, అంకం శ్రీను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ .దేవేందర్ నాయక్ , సిరందాస్. కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## అల్ ఇండియా సివిల్ సర్వీసెస్ రాష్ట కబడ్డీ జట్టుకు ఎంపిక



**పెద్ద అడిశర్లపల్లి:అక్టోబర్12(మనం న్యూస్)** నల్లగొండ జిల్లా పి.ఏ.పల్లి మండలం మేడారం గ్రామానికి చెందిన పోషమళ్ళ ఇద్దయ్య తండ్రి గురువయ్య ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ రాష్ట్ర కబడ్డీ పోటీలకు ఎంపికైనారు.ఈ నెల 16నుంచి 20వ తేదీ వరకు న్యూఢిల్లీ లోని త్యాగ రాజన్ స్టేడియం లో జరగనున్న జాతియస్థాయి కబడ్డీ పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్టు తరుపు నుంచి పోషమళ్ళ ఇద్దయ్య పి.ఇ. టి.పాల్గొననున్నారు.పోషమళ్ళ ఇద్దయ్య ప్రస్తుతం ఉమ్మడి పి.ఏ.పల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గుడిపల్లి లో వ్యాయమ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు.ఈయన ఎంతో మంది క్రీడాకారులను తయారుచేస్తూ మరోపక్క తనకి ఇష్టమైన కబడ్డీ క్రీడాలో రానిస్తున్నారు.ఈయన ఎంపిక పట్ల,గ్రామస్థులు,మండలంలో పలువురు అభినందనలు తెలియజేశారు.

# మీ స్వార్థం కోసం మోత్కూర్ భవిష్యత్తును ఆగం చేయకండి

### -ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి మోత్కూర్ అభివృద్ధిని ఆగం చెయ్యొద్దు

### జిల్లా కాంగ్రెస్ నాయకులు పన్నాల శ్రీనివాస్ రెడ్డి



**మనం మోత్కూర్** బీఆర్ఎస్ పార్టీ నాయకులు మోత్కూర్ భవిష్యత్తు అభివృద్ధి గురించి ఆలోచన చేసే పరిస్తితి లేదని. శంకుస్థాపనలతో హడావుడి చేసి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకునే ఆలోచన తప్ప అభివృద్ధి చేయాలనే చిత్తశుద్ధి లేదని కాంగ్రెస్ జిల్లా నాయకులు పన్నాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు గురువారం మోత్కూర్ విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా భవిష్యత్తు ప్రణాళికతో నిర్మించాల్సిన రోడ్డు విస్తరణ పనులే ఇందుకు నిదర్శనమని వానొస్తే పైనుంచి వచ్చే వరదతో మెయిన్ రోడ్డుపై నీళ్లు నిలిచి ఇళ్లలోకి నీళ్లు వస్తున్నాయని. పైనుంచి వచ్చే వరదను చెరువులోకి మళ్ళించడానికి సుందరయ్య కాలనీ నుంచి సైడ్ కాలువ నిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులతో కలిసి బీఆర్ఎస్ నాయకులే చెప్పారని అన్నారు . ఇప్పుడు అవేవీ లేకుండా ప్రజలను ముంచేలా కేవలం ఓట్ల రాజకీయానికి తెర తీసి మున్సిపాలిటీలో మెయిన్ రోడ్డు వెడల్పు, డ్రైనేజీ వ్యవస్థలను పూర్తి చేయకుండానే సీసీ వేయాల్సిన రోడ్డును హడావిడిగా బీటీ రోడ్డు కింద శంకుస్థాపన చేసి పనులు మొదలు పెట్టారని. ప్రజలు రోడ్డు వెడల్పు కోసం తమ ఇళ్ళనుకోల్పోయి, ఆర్థికంగా నష్టపోయినా మోత్కూర్ అభివృద్ధి కోసం అన్ని విధాల సహకరిస్తున్నారు కానీ ఎన్నికల కోసం రోడ్డును ఇష్టారాజ్యంగా ప్రణాళిక లేకుండా నిర్మించడం దుర్మార్గమని దయచేసి మీ స్వార్థం కోసం మోత్కూర్ భవిష్యత్తును ఆగం చేయకండని విజ్ఞప్తి చేశారు ఇప్పటికే డివైడర్ నాణ్యత లేకుండా నిర్మించడంతో ఇంకా పూర్తి కాకముందే శిథిలమవుతున్న దృశ్యాలను చూస్తున్నామని . గతంలో ఇలాగే మినీ ట్యాంక్ బండ్ చెరువు కట్ట పనులు కూడా ఎన్నికల కోసం హడావిడిగా నాణ్యత లేకుండా చేయడంతో కొంతకాలానికే అది పాడవటంతో పాటు కట్ట మొత్తం కుంగిపోతుందని సుందరీకరణ పనుల ఊసే లేదని . ఇప్పుడు మళ్లీ అదేవిధంగా చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి మోత్కూర్ అభివృద్ధిని ఆగం చేయొద్దని పథకాల పేరుతో బీఆర్ఎస్ చేస్తున్న మోసాలను ప్రజలు గమనిస్తున్నరని . బీఆర్ఎస్ మళ్ళీ గెలిస్తే మోత్కూర్ లో ఇసుకతో పాటు ప్రజల్ని కూడా లూటీ చేస్తరు అనే సంగతి ప్రజలకు అర్థమైందని అన్నారు.

## మొరిపిరాలలో బతుకమ్మ సంబరాలు



**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 12 (మనం న్యూస్):** మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల మొరిపిరాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాస పద్మారెడ్డి, ఉపాధ్యాయులు ముత్యం అశోక్, వేనేపల్లి సుజాత, జూకంటి కరుణాకర్, ఎర్రబెల్లి నాగమల్లు, సూరారం సత్యం, అంగన్వాడి టీచర్ మామిడి స్వప్న, మధ్యాహ్న భోజన కార్మికులు ముత్యం యాదలక్ష్మి, అంగన్వాడి ఆయా పుట్టల కృష్ణవేణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు కమ్యూనిస్టులు కమ్యూనిస్టు శ్రేణులు సిద్ధం కావాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్




**మనం మోత్కూర్** రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అవకాశవాదులను ఓడించేందుకు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. గురువారం మోత్కూర్ లో జరిగిన సీపీఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతుల్లో రెండో రోజు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయని విమర్శించారు. అవకాశవాద రాజకీయ, నాయకులను ప్రజలు స్థానిక సమస్యలపై నిలతీయాలని అన్నారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు బోల్లు యాదగిరి, మోత్కూరు మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, గుండాల మండల కార్యదర్శి మద్దేపురం రాజు, ఆత్మకూరు మండల కార్యదర్శి వేముల బిక్షం, రాచకొండ రాములమ్మ, దడిపల్లి ప్రభాకర్, పోతర బోయిన సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే భాస్కర్ రావుకు హ్యాట్రిక్ విజయం అందించాలి..!



### తొమ్మిదేళ్ల లో చేసిన అభివృద్ధిని పుస్తక రూపంలో వివరించడం అభినంద నీయం..!

### ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రజా క్షేత్రంలో ఉండాలి..!

### ఎమ్మెల్యేగా ఎన్ బీ ఆర్ సేవలు ప్రశంసనీయం..!

### రాష్ట్ర ఐటీ, మున్సిపల్, పరిశ్రమల శాఖ మినిస్టర్ కేటీఆర్

**మిర్యాలగూడ అక్టోబర్ 12 (మనం న్యూస్) :** సీఎం కేసీఆర్ నాయకత్వంలో మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు కు హ్యాట్రిక్ విజయం అందించాలని రాష్ట్ర ఐటీ, మున్సిపల్, పరిశ్రమల శాఖ మినిస్టర్ కేటీఆర్ పిలుపునిచ్చారు. గడిచిన తొమ్మిదేళ్లుగా మిర్యాలగూడ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, చేసిన సంక్షేమ పథకాల వివరాలను పుస్తక రూపంలో ముద్రించగా గురువారం ఆ పుస్తకాన్ని హైదరాబాద్ లోని ప్రగతి భవన్ నందు ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి కేటీఆర్ ఆవిష్కరించారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో (ఎన్ బీ ఆర్) నల్లమోతు భాస్కరరావు చేపట్టిన పనులు నియోజకవర్గంలో బీఆర్ఎస్ మరింత బలోపేతం అయ్యేందుకు దోహద పడిందన్నారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్టీ క్యాడర్ ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించారు. ప్రచారస్త్రంగా సోషల్ మీడియాను వినియోగించాలని చెప్పారు.

## నాటుసారా స్వాధీనం

**చింతపల్లి అక్టోబర్ 12 (మనం న్యూస్):** చింతపల్లి మండలం బోటిమీది తండాకు చెందిన నేనా వత్ రాములు ఇంట్లో చింతపల్లి ఎస్ఐ సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం విస్తృత దాడులు నిర్వహించారు. ఈ మేరకు అక్రమంగా నిలువ ఉంచిన 15 లీటర్ల నాటుసారను పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# చేయి చేయి కలపరా...?



- భువనగిరి సెగ్మెంట్లో హస్తం పార్టీ గ్రూపుల విభేదాలు తారా స్థాయికి...
- అయోమయంలో పార్టీ క్యాడర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు...
- వేరువేరుగా సభలు, సమావేశాలు...
- ఇప్పటికైనా అధిష్టానం కలుగజేసుకొని గ్రూపులకు చెక్ పెట్టేనా...?

**వలిగొండ, అక్టోబర్ 12 (మనం న్యూస్):** భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ రాజకీయాలు తారాస్థాయికి చేరుకున్నాయి. పచ్చగడ్డి వేస్తే భగ్గుమన్న రీతిలో అంతర్గత కుమ్ములాటలు మొదలయ్యాయి. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన క్యాడర్ ఉన్నప్పటికీ నేతల మధ్య సఖ్యత లేకపోవడంతో పార్టీని నమ్ముకున్న క్రింది స్థాయి కేడర్ అయోమయానికి గురవుతుంది. గతంలో భువనగిరి ఎంపీగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఉన్నప్పుడు కూడా ఇదే తరహాలో నియోజకవర్గంలో రెండు గ్రూపులుగా విడిపోయి పార్టీని నష్టపరిచే విధంగా నాయకుల తీరు ఉండేది. ప్రస్తుతం ఇప్పుడు కూడా జిల్లాలో ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి వర్సెస్ అనిల్ కుమార్ రెడ్డి రెండు వర్గాలుగా విడిపోయి ఎవరికి వారే యమునా తీరే అనే విధంగా వరుస సమావేశాలు వేరువేరుగా జరుపుకుంటున్నారు. నియోజకవర్గం కాంగ్రెస్ గ్రూప్ రాజకీయాలకు కేరాఫ్ అడ్డాగా మారిపోయింది. కాగా నియోజకవర్గంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి బీసీ నినాదాన్ని తెరపైకి తేవడంతో నియోజకవర్గంలో తనదైన శైలిలో పార్టీని నడుపుతున్న అనిల్ కుమార్ రెడ్డి మనస్థాపానికి గురై బాహాటంగానే కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై విమర్శ(స్త్రా)లు సంధించి ఇటీవలన రెండు నెలల క్రితం తన అనుచర వర్గంతో కేసీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిసి వర్గానికి టికెట్ కావాలని తెరమీదకి రాగానే అనిల్ కుమార్ రెడ్డి ఎంపీ కోమటిరెడ్డి పై ఆరోపణలు చేస్తూ బీఆర్ఎస్ లో చేరడంతో నియోజకవర్గంలోని బీసీ నాయకులు అంతా ఏకమై అనిల్ కుమార్ రెడ్డి పై కూడా విమర్శలకు దిగారు. నియోజకవర్గంలో మెజారిటీగా ఉన్న బీసీలు టికెట్ కావాలని అడగడం తప్పా అనిల్ రెడ్డికి బీసీల అంటే అంత వ్యతిరేకమా అంటూ భువనగిరి అసెంబ్లీ స్థానాన్ని బీసీలకు కేటాయించాలని డిమాండ్ పెట్టగానే అనిల్ కుమార్ రెడ్డి పార్టీ మారినాడని బీసీలు అంటే అనిల్ రెడ్డికి వ్యతిరేకం ఎందుకని చట్టసభల్లో బీసీలు ఉండకూడదా అనే ఒక వాదాన్ని తీసుకొచ్చి బీసీ నేతలు అంతా ఏకమైన స్థితికి చేరింది. ఇటు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ అటు పంజాల రామాంజనేయులు గౌడ్ భువనగిరి నియోజకవర్గంలో పార్టీని ముందుకు నడిపించేందుకు సమాయత్తం అయ్యారు. అనిల్ కుమార్ రెడ్డి పార్టీని విడిచి వెళ్లినప్పటి నుండి ఇరువురు బీసీ నేతలు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ముందుకు నడుస్తున్నారు. ఇదే తరుణంలో మళ్లీ అనిల్ కుమార్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో సరైన ప్రాధాన్యత లేదని తిరిగి మళ్ళీ సొంత గూటికి చేరుకున్నారు. దీంతో నియోజకవర్గంలో మళ్లీ సమీకరణలు, మార్పులు, చేర్పులు చోటుచేసుకున్నాయి. దీంతో పార్టీ కోసం బీసీలమైన మేము పనిచేస్తుంటే అనిల్ కుమార్ రెడ్డి పార్టీలోకి రావడంతో కొంత అసహనానికి గురయ్యారు. అయినప్పటికీ కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయమే తమ నిర్ణయం అని పార్టీ ఎవరికి టికెట్లు కేటాయించిన గెలిపించుకొని భువనగిరి ఖిల్లా పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ముందుకు సాగుతున్నారు. అదేవిధంగా ఇటీవల రావిర్యాల వద్ద నిర్వహించిన సోనియాగాంధీ బహిరంగ సభకు కూడా శివరాజ్ గౌడ్, రామాంజనేయులు గౌడ్ ఇరువురు నేతలు పోటీపడి నియోజక వర్గం నుండి భారీ సంఖ్యలో జన సమీకరణ కూడా చేశారు. అనిల్ కుమార్ రెడ్డి తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చినప్పటినుండి సీనియర్లను ఎవరిని గుర్తించడం లేదని తమకు సమాచారం లేకుండానే నియోజకవర్గంలో కార్యకర్తలతో సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారని సీనియర్ నేతలు మండిపడుతున్నారు. అంతేగాక ఈ విధంగా ఎవరికి సమాచారం లేకుండా సభలు, సమావేశాలు నిర్వహించడం పట్ల పార్టీకి నష్టం చేసే విధంగా ఉందని బాహాటంగానే సీనియర్ నేతలు విమర్శ(స్త్రా)లు గుప్పిస్తున్నారు. బుధవారం సాయంత్రం వలిగొండలో అనిల్ కుమార్ రెడ్డి నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర నాయకులు శివరాజ్ గౌడ్ కూడా హాజరయ్యారు. ఈ సమావేశంలో అనిల్ కుమార్ రెడ్డి అనుచరులు కొందరు ఆయనకు అనుకూలంగా ప్రసంగం చేయడంతో శివరాజ్ గౌడ్ వేదిక పైననే ఖండించారు. బీసీ నేతగా తాను కూడా బరిలో ఉన్నానని హైకమాండ్ ఎవరికి టిక్కెట్ ఇస్తుందో కూడా తెలియదని ఎవరికి టికెట్ ఇచ్చినా పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్దామని ఆయన సభలోనే తేల్చిపడేశారు. అంతేకాక సీనియర్లను గుర్తించడం లేదని కోమటిరెడ్డి వెంకటరెడ్డి వర్గీయులైన ఉమ్మడి నల్లగొండ జిల్లా జెడ్పి చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో బీబీనగర్ లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఉద్యమ నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి, పోత్నక్ ప్రమోద్ కుమార్, రామాంజనేయులు గౌడ్ తదితరులు హాజరయ్యారు. అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ పడినప్పటికీ కూడా ఇంకా నియోజకవర్గంలో ఇలా గ్రూపు రాజకీయాలు యధాతదంగా కొనసాగుతుండడంతో క్రింది స్థాయి కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రెండు నెలల లోపు ఎన్నికలు జరగాల్సి ఉండగా ఇంకా కూడా నియోజకవర్గంలో నాయకులు ఐక్యమత్యంగా ముందుకు సాగకుంటే ఎలా ప్రత్యర్థి పార్టీలను ఢీ కొంటామని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వాపోతున్నారు. ఓవైపు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ దూసుకుపోతు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి తనదైన శైలిలో ముందుకు వెళ్తున్నారు. ఈనెల 16న భువనగిరిలో నిర్వహించనున్న కెసిఆర్ భారీ బహిరంగ సభకు జన సమీకరణ లో భాగంగా భువనగిరి, వలిగొండ తదితర అన్ని మండలాల్లో కార్యకర్తల సమావేశాలను నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ఎన్నికలకు సమాయత్తమవుతు ఆయన ప్రచారంలో ఇప్పటికే ముందు వరుసలో దూసుకెళ్తున్నారు. ఇలాంటి తరుణంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ మాత్రం అంతర్గత కుమ్ములాటలకే పరిమితం అవుతుంది. ఇప్పటికైనా అధిష్టానం స్పందించి హస్తం పార్టీ గ్రూప్ రాజకీయాలకు చెక్కుపెట్టి పార్టీ గెలుపు కోసం కృషి చేసే విధంగా చూడాలని మేధావులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## తుంగతుర్తి నియోజకవర్గంలో అధికారులను మార్చాలి

### ఎన్నికలు సజావుగా జరిగేలా రాష్ట్ర ఎన్నికల సంఘం చొరవ చూపాలి

### కాంగ్రెస్ నాయకుల డిమాండ్



**మనం మోత్కూర్** త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో తుంగతుర్తి నియోజకవర్గంలోని 9 మండలాల్లో, రెండు మున్సిపాలిటీల్లోని అధికారులను వెంటనే మార్చాలని కాంగ్రెస్ మోత్కూర్ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కారుపోతుల వెంకట్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని 9 మండలాల్లో ఉన్న ఎమ్మార్వోలు, ఎస్ఐలు, మోత్కూర్, తిరుమలగిరి మున్సిపాలిటీల కమిషనర్ లను వెంటనే ఈ నియోజకవర్గం నుంచి బదిలీ చేసి కొత్త అధికారులను నియమించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్ నియోజకవర్గంలో ప్రస్తుతం ఉన్న అన్ని శాఖల్లో తనకు అనుకూలంగా ఉన్న అధికారులను, ఎస్ఐలను నియమించుకున్నారని, తుంగతుర్తి లో పనిచేసిన ఎమ్మార్వోనే మోత్కూర్ లో ఎమ్మార్వో గా నియమించారని, ఇదేవిధంగా మిగతా అధికారులను, ఎస్సైలను ఎమ్మెల్యేకు అనుకూలంగా ఉన్నవారిని పెట్టుకున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే కిషోర్ కు అనుకూలంగా ఉన్న అధికారులు, పోలీసులు ప్రతిపక్ష పార్టీల నాయకులను ఇబ్బందులకు గురి చేస్తారని, ప్రజలను ప్రలోభ పెట్టి బీఆర్ఎస్ కు అనుకూలంగా ఓట్లు వేయించే అవకాశం ఉందని, గత ఎన్నికల్లో కూడా ఎన్నో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలు ఉన్నందున రాష్ట్ర ఎన్నికల అధికారి, సూర్యాపేట ఎన్నికల అధికారి స్పందించి నియోజకవర్గంలో ప్రస్తుతం ఉన్న ఎమ్మార్వో లను, ఎస్ఐలను వెంటనే బదిలీ చేసి నూతన అధికారులకు బాధ్యతలు అప్పగించి ప్రజాస్వామ్యతంగా ఎన్నికలు జరిగేలా చూడాలని కోరారు. ఎమ్మార్వోలను, ఎస్ఐలను మార్చాలని ఎన్నికల అధికారులకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు జినుకల కనకయ్య, బుషిపాక రమేష్, అవిశెట్టి కిరణ్, నిమ్మల శ్రీనివాస్, ఎరసానిపల్లి సందీప్, వల్లందాసు నవీన్, ఆలకుంట్ల శ్రీను, దొండ శ్రీశైలం, గుండు రాజేష్ పాల్గొన్నారు.

## ఆలేరు గడ్డపై కాషాయ జెండా ఎగరవేయడం ఖాయం

### - సోమ వీర రాజు, పివి శ్యాంసుందర్ రావు



**భువనగిరి ప్రతినిధి, అక్టోబర్ 12 (మనం న్యూస్):** తుర్కపల్లి మండల కేంద్రంలో జేఎం గార్డెన్ లో బీజేపీ మండల సమావేశం మండల అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీ నారాయణ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భువనగిరి పార్లమెంట్ పరిధి ఎన్నికల ఇంచార్జ్, ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, జాతీయ కార్యవర్గ సభ్యులు సోమా వీర్రాజు, బీజేపీ జిల్లా అధ్యక్షులు పీవీ శ్యామ్ సుందర్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సోమ వీర్రాజు మాట్లాడుతు నవంబర్ 30న జరగనున్న తెలంగాణ రాష్ట్ర అసంబ్లీ ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గంలో బీజేపీ జెండాను ఎగరవేయాలని, దానికోసం మండలంలో నాయకులు, కార్యకర్తలు బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జ్ లు కష్టపడి పనిచేయాలని అన్నారు. రాష్టంలో బీజేపీ ప్రభుత్వం రావటానికి బీజేపీ వద్ద ప్రణాళికలు సిద్దంగా ఉన్నాయని అన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు పీవీ శ్యామ్ సుందర్ రావు మాట్లాడుతూ ఈ రాష్టంలో కేసిఆర్ పాలన వల్ల ప్రజలు విసుగు చెందారని దేశంలో తెలంగాణ అవినీతిలో నెంబర్ వన్ గా ఉందని నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కల్వకుంట్ల కుటుంబంలో వారికి తప్ప ఎవ్వరికి ఉద్యోగాలు రాలేదన్నారు. బీజేపీ కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చిందని వాటిని ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమలో రాష్ట కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, సూదగని హరిశంకర్ గౌడ్, వట్టిపల్లి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవుల నరేందర్, ఆలేరు అసంబ్లీ కన్వీనర్ చేరిగే శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి దొంకేన రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, జిల్లా గీత సెల్ కన్వీనర్ తిరుమల కృష్ణ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శిలు మేకల శ్రీనివాస్, పెండెం నర్సింహులు, బీజేవైఎం ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ బాణోత్ నరేందర్ నాయక్, సర్పచ్ లు పడాల వనిత, దేవందర్ నాయక్, జక్కుల వెంకటేష్, రమేష్ నాయక్, నాయకులు శత్రు, శేఖర్, రామచందర్, భిక్షపతి, నర్సింహా యాదవ్, శ్రీహరి, భాస్కర్, వెంకటేష్, ఛాన్ పాషా, వేణు, భాను తరితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంతో అవినీతికి అడ్డుకట్ట..!

### ప్రతి పౌరుడు చట్టం పై అవగాహన పెంచుకోవాలి..! సమాచార హక్కు చట్టం పట్టణ కమిటీ సైదులు..!



**మిర్యాలగూడ అక్టోబర్ 12 (మనం న్యూస్) :** సమాచార హక్కు చట్టం వినియోగించి అవినీతికి అడ్డుకట్ట వేయాలని సమాచార హక్కు చట్టం మిర్యాలగూడ పట్టణ కమిటీ అధ్యక్షులు కొత్తపల్లి సైదులు అన్నారు. గురువారం ఆయన స్థానికంగా మాట్లాడారు. సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చి 18 ఏళ్లు అవుతుందన్నారు. ఆయా ప్రభుత్వ ఆఫీసుల్లో సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తులు తీసుకునే అధికారులు ఉంటారన్నారు. పిర్యాదులు చేసేవారు, సమాచారం కావాల్సిన వారు ఈ సేవలను వినియోగిచుకోవాలని కోరారు. ప్రభుత్వ, అనుబంధ వ్యవస్థలు పారదర్శకంగా నిర్వహించేందుకు సమాచార హక్కు చట్టం కీలకంగా పనిచేస్తున్నారు. సమాచార హక్కు చట్టం పై పుస్తకాలు, కర పత్రాల రూపంలో ప్రచారం చేసినట్లు తెలిపారు. సమాచార హక్కు చట్టంపై విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**భువనగిరి, అక్టోబర్ 12 (మనం న్యూస్):** భువనగిరి పట్టణంలోని పలు ప్రాంతాల్లో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు పాదరాజు ఉమా శంకర్ రావు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మరియు ఓటరు జాబితా పరిశీలన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న భారతీయ జనతా పార్టీ మాజీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు సోమ వీర రాజు భువనగిరి పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ఓటరు పరిశీలన చేయడం మరియు ఓటు ప్రత్యేకత ప్రజలకు వివరించారు. మరియు కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు పి వి శ్యామ్ సుందర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు చందా మహేందర్ గుప్త, జిల్లా



కార్యదర్శి మరియు మున్సిపల్ కౌన్సిలర్ రత్నపురం బలరామ్, పట్టణ ప్రధాకార్యదర్శి ఎంగలి లక్ష్మణ్, రామకృష్ణ, మల్లిఖార్జున్, రాకేష్, కిరణ్, సతీష్, సాయి, హరి మహేందర్, వెంకటేష్, కృష్ణ, గోపి, తదితరులు పాల్గొన్నారు.


## మునుగోడు టికెట్ కాంగ్రెస్ కే కేటాయించాలి



**– మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బేత వెంకటేష్ యాదవ్**

**మర్రిగూడ, అక్టోబర్ 12(మనం న్యూస్ ):**గురువారం రోజు గాంధీభవన్ లో జరిగిన ప్రెస్ మీట్ లో మునుగోడు ఎమ్మెల్యే టికెట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కే కేటాయించాలి మర్రిగూడ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బేత వెంకటేష్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా కష్టనష్టాలు అనుభవించి ఇప్పటివరకు పార్టీ క్యాడర్ను కాపాడుకుంటూ ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా లొంగకుండా పార్టీలో పనిచేసిన కార్య కర్త మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉండొద్దని మునుగోడు కాంగ్రెస్ పార్టీ గెలుపొందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని,కాబట్టి సోషల్ మీడియా పత్రికలలో వస్తున్న అపోహలను తొలగించి కాంగ్రెస్ పార్టీ లో పనిచేసిన వ్యక్తులకు టికెట్ కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ యూత్ కాంగ్రెస్ మునుగోడు అధ్యక్షులు, మర్రిగుడ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బేత వెంకటేష్ యాదవ్, నాంపల్లి యూత్ నాయకులు అంజనేయులు యాదవ్, నారాయణపురం మండలం యూత్ అధ్యక్షులు దీప ప్రవీణ్ రెడ్డి, మునుగోడు మండలం యూత్ అధ్యక్షులు నక్క వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఆధ్వర్యంలో బతుకమ్మ పాట షూటింగ్ చిత్రీకరణ



**మనం మోత్కూర్** ప్రకృతిని ఆరాధిస్తూ ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే మహిళలు,ఆడ పడుచులు అమ్మాయిలు గొప్పగా జరుపుకునే పూల పండగ బతుకమ్మ పాట షూటింగ్ గురువారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ ప్రాశస్త్యం తెలిపే పాటతో షూటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మోత్కూరు ట్యాంక్ బండ్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రాంగణం, అనాజిపురం,పారుపల్లి గ్రామాల్లో పాటని చిత్రీకరించారు.నట రాజ్ డ్యాన్స్ అకాడమీ అధ్యక్ష్యులు గిరి నల్ల దర్శకత్వంలో సినీ ఆర్టిస్టులు సుష్మిత,అర్చన,కెమెరా మెన్ శివ,డ్రోన్ ప్రవీణ్,సీనియర్ రంగ స్థల నటులు ఎస్.ఎన్.చారి పర్యవేక్షణలో బండి సత్తన్న, మధు రచనలోని ఒక్కొక్క పువ్వేసి వల సంద మామయ్యలో అనే బతుకమ్మ పాటను ప్రకృతి అందాల నడుమ అద్భుతంగా చిత్రీకరించారు. లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు పెద్ద ఎత్తున అందంగా పేర్చిన బతుకమ్మలను పాఠశాల తల్లిదండ్రులు,పారుపల్లి అనాజిపురం, గ్రామ ప్రజలతో కలిసి అత్యద్భుతంగా బతుకమ్మ ఆడి పాడిన తీరును చూడ ముచ్చటగా చిత్రీకరించారు.ఈ షూటింగ్ లో లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రిన్సిపాల్ ఓ.సత్యనాథ్,లి స్కూల్ టీచర్స్ శోభ, మౌళీ,సబిత, కవిత,లావణ్య,స్వప్న,లత,కృష్ణ, మత్స్యగిరి,ప్రతాప్, నర్సయ్య,రఫీ,చిట్టి బాబు తదతరులు పాల్గొన్నారు.

## భారత వ్యవసాయ రంగానికి ఎమ్మెస్ స్వామినాథన్ చేసిన సిఫారసులు మరువలేనివి

- **ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎమ్మెస్ స్వామినాథన్ స్మారక సెమినార్‌లో అఖిలభారత కిసాన్ సభ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి**

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 12 మనం న్యూస్ః** భారత వ్యవసాయ రంగ అభివృద్ధికి ఎమ్మెస్ స్వామినాథన్ చేసిన సేవలు మరువలేనివని అఖిల భారత కిసాన్ సభ జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో సిపిఎం సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎమ్మెస్ స్వామినాథన్ స్మారకార్థం.భారత వ్యవసాయ రంగం – స్వామినాథన్ సిఫారసులు అనే అంశంపై నిర్వహించిన సెమినార్ కు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. 2014, 2018ఎన్నికల సందర్భంగా బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే స్వామినాథన్ సిఫారసులను అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో స్వామినాథన్ సిఫారసులను దేశంలో అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. స్వామినాథన్ దేశంలో ఉన్న రైతుల ఆదాయాన్ని పెంచాలనే ఉద్దేశంతో వ్యవసాయ రంగంలో అనేక పరిశోధనలు చేశారని అన్నారు. చేసిన పరిశోధనలకు గాను అవార్డులు వచ్చాయన్నారు.దేశం అభివృద్ధి కావాలంటే వ్యవసాయం అభివృద్ధి కావాలని అప్పుడే దేశం అభివృద్ధి అవుతుందని అన్నారని అన్నారు. రైతాంగానికి మద్దతు ధర ఇవ్వాలని అనేక సిఫారసులు చేశారని అన్నారు. దేశంలో ఉన్న మహిళా రైతుల అభ్యున్నతి కోసం కుటుంబ స్త్రీ పథకం అమలు చేయాలని స్వామినాథన్ సిఫారసు చేశారని అన్నారు. వ్యవసాయ రంగంలో యువతను ప్రోత్సహించాలని స్వామినాథన్ సూచించారని అన్నారు.

విత్తన ఏర్పాటు సంస్థగా భారతదేశం అభివృద్ధి కావాలని నిరంతరం ఆకాంక్షించారని అన్నారు. విత్తన రంగంలో వస్తున్న మార్పులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరం పరిశోధనలు జరపాలని డిమాండ్ చేశారు. దేశంలో 1991 నుండి పీవీ నరసింహారావు, 1994 నుండి డెంకల్ లు ప్రవేశపెట్టిన సరళీకరణ ఆర్థిక విధానాలు, ప్రతిపాదనల వల్ల దేశంలో సంస్కరణలు వేగవంతం అయ్యాయని దాని మూలంగా రైతాంగం అనేక సబ్సిడీలను కోల్పోయిందన్నారు. ప్రతి కుటుంబానికి53 ఎకరాల భూమికన్నా ఎక్కువగా ఉండకూడదని చట్టం చెబుతుంటే పాలకులు ట్రస్టులపేరుతో వేలాది ఎకరాల భూములను తమ గుప్పెట్లో ఉంచుకొని అక్రమ సంపాదనకు పాల్పడుతున్నారని అన్నారు. దేశంలో భూ సంస్కరణలు అమలుచేసి భూమిలేని పేదలందరికీ ఒక ఎకరం భూమి ఇవ్వాలని సిఫారసు చేశారని అన్నారు. ఆ సిఫారసులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తుంగలో తొక్కయని విమర్శించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాల మూలంగా దేశంలో అనేక మంది రైతులు చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 16 వేలమంది రైతులు ఈ సంవత్సరంలో చనిపోయారని అన్నారు. ఇందులో 6000 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, 700 మంది రైతులు విద్యుత్ ప్రమాదం మూలంగా చనిపోయారని అన్నారు. మిగతా రైతులు వ్యవసాయం గిట్టుబాటు కాక తెచ్చిన అప్పులు తీరక చనిపోయారని అన్నారు. రైతంగం పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని విమర్శించారు. సిపిఎం పార్టీ నేతృత్వంలోనికేరళ వామపక్ష ప్రభుత్వం మద్దతు ధర తో పాటు 700 రూపాయలు అదనంగా బోనస్ ఇస్తుంద న్నారు.